

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 19 - నవంబర్ - 2024



## కాపు వనభోజనం మహోత్సవానికి సర్వం సిద్ధం..ఏర్పాట్లను పరిశీలిస్తున్న వాసిరెడ్డి

**కాకినాడ రూరల్ , నవంబర్ 18 ( ప్రభాతవార్త ) :**

కాకినాడ కాపు సద్భావన సంఘం, కాపునాడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్తీక వన సమారాధన ఏర్పాట్లను ఆదివారం అధ్యక్షుడు వాసిరెడ్డి ఏసుదాసు బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి ఏసుదాసు మీడియాతో మాట్లాడుతూ ఈనెల 24వ తేదీ ఆదివారం నిర్వహించే కాపు కార్తీక వనభోజనం మహోత్సవానికి కాపు, తెలగ, బలిజ ,ఒంటరి, మున్నూరు కాపు సోదర సోదరీమణులు కుటుంబ సమేతంగా విచ్చేసి కాపు వనభోజన మహోత్సవంలో పాల్గొ



నాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పార్టీలకతీతం గా కాపు సామాజిక వర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులను సత్కరించుకుని వారికి మెమొంటోలను ఇవ్వడం జరుగుతుందని దాసు అన్నారు. ఉదయం శమీ పూజ అనంతరం పలహారం చిన్నారులకు, మహిళలకు ప్రత్యేక ఆటల పోటీలు, క్విజ్, హౌసీ పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి ఒక్కరూ వనభోజనం మహోత్సవంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షు డు బసవ ప్రభాకర్ రావు ,ఫౌండర్ మాధవరపు పట్టాభిరామయ్య ,సిద్దు నూకరాజు కూరాకుల చంటిబాబు, సేతు మాధవరావు, తుమ్మల కామరాజు, నూకల బలరాం, మాధవరపు తిరుమలరావు, గొల్లపల్లి లక్ష్మణరావు, వాసిరెడ్డి జ్యోతి ప్రకాష్, దూడల నాగభూషణం, కాట్నం ప్రసాద్, సురేష్, జంక్షన్ బాబ్జి, మాధవరపు సత్యనారాయణ కాపు సద్భావన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం



**ప్రత్తిపాడు , నవంబర్ 18 ( ప్రభాతవార్త ) :**

కార్తీక మాసంలో ప్రతి సంవత్సరం శివకేశవ సాయి సత్సంగం ఆధ్వర్యంలో నిర్వహించే వనభోజన కార్యక్రమాన్ని ఈ సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పంపండి పరిసర గ్రామ ప్రాంతాలైన ఉత్తరకంచి, శరభవరం, రాచపల్లి, లంపక లోవ గ్రామాలనుంచి భక్తులు అధికంగా విచ్చేసి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ ఆవరణలో కాకినాడకు చెందిన ప్రముఖ ఆసుపత్రి మెడికవర్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు.సుమారు 200 మందికి పైగా ఈ వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు.. వారికి మెడికవర్ వైద్య బృందం తగిన మందులను చికిత్సలను సూచించారు. ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించే నందుకుగాను కమిటీ సభ్యులు మెడికవర్ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు..మెడికవర్ వైద్యులు డాక్టర్ అభిషేక్ మరియు సిబ్బంది అభిలాష్, నాగేంద్ర, శివ శంకర్, రమేష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## సమయపాలనపై ఆర్టీసీ సిబ్బందికి అవగాహన



**రావులపాలెం , నవంబర్ 18 ( ప్రభాతవార్త ) :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ నిర్వహిస్తున్న సమయపాలనా మాసోత్సవాల్లో భాగంగా సోమవారం రావులపాలెం డిపోలోని డ్రైవర్లు, కండక్టర్లకు అవగాహన కల్పిం చారు. డిపో మేనేజర్ కె.డి.ఎం.ఎస్.కుమార్ సమయపాలన వలన కలిగే ఉపయోగాలపై వారికి అవగాహనా కల్పించారు. బస్సుల్లో తలెత్తే యాంత్రిక లోపాలపై చర్యలు తీసుకోవడానికి ప్రత్యేకంగా ఒక సూపర్వైజర్ ని నియమిం చామని డిఎం తెలిపారు. ప్రతి రోజు సర్వీసు పూర్తయిన తరువాత సదరు సర్వీసు డ్రైవర్ నుంచి ఆ బస్సు యాంత్రిక లోపాలను అడిగి తెలుసుకొని యుద్ధ ప్రాతిపదికన లోపాలను సరిచేసి పూర్తి కండిషన్ లో ఉన్న బస్సును తిరిగి సర్వీసుకు ఇచ్చేలా ఏర్పాట్లు చేసామని చెప్పారు. ఈనెల 16వ తేదీ నుంచి డిసెంబర్ 15వ తేదీ వరకు నెల రోజుల్లో బస్సులు అన్ని పూర్తి స్థాయి మరమ్మ త్తులు చేసిన తరువాత మెకానికల్ సూపర్వై జర్ సమక్షంలో రోడ్ టెస్ట్ చేసి సదరు బస్సుకి ఏవిధమైన లోపాలు లేవని నిర్ధారించుకుని ప్రయాణికులను సౌకర్యవం తమైన ప్రయాణం అందించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రయాణికులకు సమయపాలనతో కూడిన ప్రయాణం అందించేలా కృషి చేయాలని సిబ్బందికి కోరారు.

## మాజీ మంత్రి తోట నరసింహంకు ఘన స్వాగతం



**గండేపల్లి , నవంబర్ 18 ( ప్రభాతవార్త ) :**

విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన మాజీ మంత్రి, మాజీ పార్లమెంటు సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోట నరసింహంకు నియోజకవర్గంలోని వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మధురపూడి విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. నరసింహం ను శాలువలు పూలమాలతో ఘనంగా సత్కరించి సన్మా నించారు. అనంతరం ర్యాలీగా కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంకి చేరుకున్నారు.ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజ కవర్గంలోని కిర్లంపూడి,గండేపల్లి, జగ్గంపేట,గోకవరం మండలాలకు చెందిన వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తేటగుంట శివాలయంకు అధిక సంఖ్యలో భక్తులు

**అన్నవరం , నవంబర్ 18 ( ప్రభాతవార్త ) :**

కాకినాడ జిల్లా తుని మండలంతేటగుంట శివాలయానికి భక్తులు పోటేత్తారు, తెల్లవారు జామునుండే అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అభిషేకలు నిర్వహించారు, భక్తులకు ఎ విధమైన ఇబ్బందులు కలగకుండా ఆలయ చైర్మన్ గాంధీ పర్యవేక్షణలో ఆలయ కమిటీ, శివ సేవకులు ఏర్పాట్లు చేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం సుమారు 6000 మందికి భారీ ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రశాంత్ మాట్లాడుతూ కార్తీక మాస విశిష్టతను తెలుపుతూ శరదృతువు ఉత్తర భాగంలో వచ్చే కార్తీకమాసం నెల రోజులు పర్వదినాలే. కార్తీక మాస మహాత్మ్యాన్ని మొదటగా వశిష్ట మహర్షి జనక మహారాజుకు వివరించగా శౌనకాది మునులకు సూతుడు మరింత వివరంగా చెపారు. కార్తీక మాసంలో అర్చనలు, అభిషేకాలతోపాటు, స్నాన దానాదులు కూడా అత్యంత





విశిష్టమైనవే. నదీస్నానం, ఉపవాసం, దీపారాధన, దీపదానం, సాలగ్రామ పూజ, వన సమారాధనలు ఈ మాసంలో ఆచరించదగ్గ విధులన్నారు. ఆలయ చైర్మన్ పేరూరి గాంధీ మాట్లాడుతూ కార్తీకమాసంలో శ్రీ మహావిష్ణువు చెరువులలో, దిగుడు బావులలో, పిల్ల కాలువలలోనూ నివసిస్తాడని. అందుకే ఈ మాసంలో వాపీ, కూప, తటాకాదులలో స్నానం చేయడం ఉత్తమని, కుదరని పక్షంలో సూర్యోదయానికి ముందే స్నానం చేసే నీటిలోనే గంగ, యమున, గోదావరి, కృష్ణ, కావేరి , నర్మద, తపతి, సింధు మొదలయిన నదులన్నింటి నీరూ ఉందని భావించాలని ఏడాది మొత్తంలో పండుగలు, పూజలు, పునస్కారాలు ఎన్నో చేస్తాం. వినాయక చవితి, దసరా తొమ్మిది రోజులు, సంక్రాంతి మూడు రోజులు ఇలా జరుపుకుంటాం. కానీ కార్తీకమాసం నెలరోజులూ ప్రత్యేకమేనని. మరీ ముఖ్యంగా శివకేశవులకు అత్యంత ప్రీతికరమైన మాసం ఇది. అయితే దైవభక్తి మాత్రమే కాదు ఈ నెలలో ఆచరించే ప్రతి క్రియ వెనుక ఆరోగ్య రహస్యం దాగి ఉందన్నారు.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ సతీష్



**గోపాలపురం , నవంబర్ 18 ( ప్రభాతవార్త ) :**

ప్రస్తుతం సమాజంలో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని, ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ కె.సతీష్ కుమార్ హెచ్చరించారు. గోపాలపురం మండలంలోని, చిట్యాల గ్రామ ఎస్బీఐ బ్యాంకులో సైబర్ నేరాలపై సోమవారం ఎస్సై ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. సైబర్ నేరాల పట్ల ప్రతిఒక్కరూ అవగాహనా కలిగి ఉండాలని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైనట్లయితే తక్షణమే తమకు తెలియజేయాలని కోరారు. 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని అన్నారు. అనాధికార లింకులు క్లిక్ చేసినట్లయితే మన విలువైన సమాచారాన్ని దొంగిలించి మోసగాళ్ళు బ్లాక్ మెయిళ్ళకు పాల్పడతారన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపే ఓటిపీలు, లింకులు క్లిక్ చేసినట్లయితే బ్యాంకు ఖాతాల్లోని నగదును కేటుగాళ్ళు కాజేస్తారని అన్నారు. ఆన్లైన్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ తదితర వాటిల్లో లావాదేవీలు సురక్షితంగా ఎలా చెయ్యాలనేది వివరించారు. సోషల్ మీడియాల్లో చేసే పోస్టింగులు ఒకటికి రెండుసార్లు సరిచూసుకుని పోస్టింగ్ చెయ్యాలని ఎస్ఐ సతీష్ కుమార్ చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్, గ్రామస్థులు, ఖాతాదారులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక ఎగుమతులు అడ్డుకుంటే చర్యలు తీసుకుంటాం : జాయింట్ కలెక్టర్

**సీతానగరం , నవంబర్ 18 ( ప్రభాతవార్త ) :**

ప్రభుత్వ అనుమతి పొందిన ఇసుక ర్యాంపులలో సొంత కారణాల దృష్ట్యా ర్యాంపుల్లో ఎగుమతులు అడ్డుకున్న వారిపై చర్యలు తీసుకుంటామని తూర్పు గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు అన్నారు. మండలంలో వంగలపుడి ఇసుక రేవులో గత రెండు రోజులుగా ట్రాక్టర్ డ్రైవర్లు తమకు గిట్టుబాటు అవ్వడం లేదని రేటు పెంచాలని కోరుతూ ర్యాంపు నిలిపివేశారు. దీనిపై ర్యాంపు పరిశీలించిన సబ్ కలెక్టర్ చిన్న రాముడు మాట్లాడుతూ ప్రభుత్వం ఉచిత ఇసుక పథకంలో బాగంగా ఓపెన్ రీచ్ లు ఏర్పాటు చేసిందని అందులో బాగంగా ఇసుక ఎగుమతి చెయ్యడానికి నిబంధనల మేరకు ఒక సంస్థ కాంట్రాక్ట్ దక్కించుకుందని ఆ నిబంధనల మేరకు ట్రాక్టర్ల కు , ఇసుక ఎగుమతికి ఒక ధర నిర్దేశించగా అదరలకు మాత్రమే లోబడి ఉంటాయని అలా కాకుండా ట్రాక్టర్ల డ్రైవర్లు తమకు గిట్టుబాటు అవ్వడం లేదని చెప్పడం సరికాదని అన్నారు. గిట్టుబాటు ధర నచ్చిన వారు ఎవరైనా ఎగుమతుల్లో పాల్గొనవచ్చుననీ అలా కాకుండా ఆటంకాలు సృష్టిస్తే చర్యలు తీసుకుం టామని అన్నారు. రోజుకు వెయ్యి నుంచీ రెండు వేల మెట్రిక్ టన్నుల ఇసుక తరలించాలని లక్ష్యంగా ఉందని అన్నారు.



స్థానికంగా ఇల్లు కట్టుకునే వారు కార్యదర్శి లెటర్ ఆధారంగా ఇసుక పట్టుకెళ్ల వచ్చు నని అలా కాకుండా గుట్టలు పెట్టీ వ్యాపారం చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. ర్యాంపు లలో నిబంధనలు విరుద్ధంగా అమ్మకాలు జరిగినట్లు తెలిస్తే ర్యాంపు నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన పనులకు ఆటంకం కలిగించేవారి పైనా చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం నిరసన కార్యక్రమం కోసం ఏర్పాటుచేసిన టెంట్ తొలగించి ఇసుక ఎగుమతులు పునః ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో తాసీల్దార్ శ్రీనివాస్, ఎస్సై డి రాం కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## లంక భూములు నదీ కోత నుంచి రక్షించాలి

**- కేంద్ర,రాష్ట్ర నిధులతో గ్రోవెన్స్ నిర్మించాలి**
**- ఉప సభాపతి ద్వారా జల వనరుల మంత్రిని కోరిన ఎమ్మెల్యే బండారు**

**కోనసీమ బ్యూరో , నవంబర్ 18 ( ప్రభాతవార్త ) :**

వరదల సమయంలో నదీ కోతకు గురవుతున్న లంక భూముల రక్షించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నేడు జరిగిన శాసన సభా సమావేశంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కోరారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ భారీ వరదలు వచ్చినప్పుడు ధవళేశ్వరం ఆనకట్ట దిగువన కొత్తపేట నియోజకవర్గంలో వశిష్ట నది ఎడమ గట్టు,గౌతమి నది కుడి, ఎడమ గట్టు కోతకు గురై సారవంతమైన భూములు కొట్టుకుపోతున్నాయని అన్నారు.ముఖ్యంగా కొత్తపేట నియోజ కవర్గం లో బడుగువానిలంక,కొమరాజులంక,వానపల్లి లంక, సత్తెమ్మ లంక,పులిదిండి,పోలవరం,గోపాలపురం గ్రామాల్లో సారవంతమైన భూములు కోతకు గురై కొబ్బరి చెట్లు కూడా కొట్టుకుపోతున్నాయి సభలో వివరించారు.శాసన సభ ఉప సభాపతి రఘురామ కృష్ణరాజు ద్వారా జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించి విపత్తు నిర్వహణ నిధుల ద్వారా నదీ తీరానికి గ్రోవెన్స్ నిర్మాణం చేయాలని కోరారు.గ్రోవెన్స్ నిర్మాణం చేపట్టడం వల్ల వరదల సమయంలో లంక భూములు కోతకు గురవ్వకుండా ఉండటం వల్ల అనేక మంది రైతులు భూములు కోల్పోకుండా ఉంటారని కావునా ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సత్యానందరావు పేర్కొన్నారు.

## జన్యుశాస్త్రం పై అవగాహన కలిగి ఉండాలి




**అంబాజీపేట , నవంబర్ 18 ( ప్రభాతవార్త ) :**

జన్యుశాస్త్రంపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని, సెంటర్ ఫర్ సెల్యూలర్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ) అనేది ఆధునిక జీవశాస్త్రం యొక్క సరిహద్దు ప్రాంతాలలో ప్రధాన పరిశోధనా సంస్థ అని దీనిపై ప్రతీ విద్యార్థి కి అవగాహన ఉండాలని బైర్రాజు ఫౌండేషన్ సిబ్బంది వివరిం చారు. రీజనల్ సైన్స్ సెంటర్ (సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం) పర్యవేక్షణలో అంబాజీపేట జెడ్పీ హైస్కూల్లో విద్యార్థుల కు సంచార వాహనం ద్వారా జన్యు శాస్త్రముపై బైర్రాజు ఫౌండే షన్ సిబ్బంది విద్యార్థులకు సోమవారం అవగాహణ కల్పించారు. సీసీఎంబీ టీమ్ సభ్యులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్లో జన్యుపరమైన విజ్ఞానమునకు సంబంధించిన సుమారు 20 అంశాలపై వివరించారు. జడ్పీ హైస్కూల్ ఇన్చార్జి హెచ్ఎం బి.ఎస్.ఎన్.మూర్తి అధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా తూర్పు కాపు కార్తీక వన సమారాధన



**జగ్గంపేట / గండేపల్లి , నవంబర్ 18 ( ప్రభాతవార్త ) :**

జగ్గంపేట నియోజకవర్గ తూర్పు కాపు సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన గుర్రపాలెం రోడ్డు లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జగ్గంపేట జనసేనపార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, నియోజకవర్గంలోని ఉమ్మడి కూటమి నాయకు లు, వివిధ పార్టీల నేతలు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో బొడ్డు కొండ వెంకటరమణ,రాజనాలశ్రీను, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు



**రౌతులపూడి , నవంబర్ 18 ( ప్రభాతవార్త ) :**

కార్తీక మాసం రెండవ సోమవారం పురస్కరించుకొని భక్తులతో శివాలయాలు కిటకిటలాడాయి. తెల్లవారు జాము నుండి భక్తులు బారులు తీరి అభిషేకాలు చేశారు. శివుడికి ఇష్టమైన రుద్రాభిషేకం ను ఆలయ పండితులు నిర్వహించారు. శృంగవరం ,మెరకచామవారం గ్రామాల నడుమ నందనవనంలో వెలసిన స్వయంభూ శ్రీ ఉమా వర్దిని నాగలింగేశ్వర స్వామి ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణతో అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ సభ్యులు తీర్చిదిద్దారు. అదేవిధంగా వేద పండితులు స్వామివారిని అలంకరించారు. యామన రామకృష్ణ, యామన చంటిబాబు కుటుంబీకులుఅన్నదానం నిర్వహించారు. రౌతులపూడి శివాలయం లో శివుడికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.

## లిడియా కళాశాలలో ఫార్మసీ వారోత్సవాలు



**రావులపాలెం , నవంబర్ 18 ( ప్రభాతవార్త ) :**

రావులపాలెం మండలం ఈతకోట లిడియా ఫార్మసీ కళాశాలలో సోమవారం 63వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. కళాశాల సెక్రటరీ గొల్లపల్లి శ్రీధర్, ప్రిన్సిపాల్ డాక్టర్ మనోహర్ బాబు కార్యాక్రమన్ని ప్రారంభించారు. ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తరఫున ఈ సంవత్సరం థింక్ హెల్త్ – థింక్ ఫార్మసీ అనే నేపథ్యంతో ఈనెల 18వ తేదీ నుంచి 23వ తేదీ వరకు వారం రోజుల పాటు వివిధ కార్యాక్రమలు నిర్వహించనున్నామని ప్రిన్సిపాల్ మనోహర్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా క్విజ్, పండ్లను వివిధ రకాల ఆకారాల్లో తయారుచేసే పోటీలను నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# సుబ్రహ్మణ్యేశ్వర షష్ఠి పందిరి రాట మంచి లో టీడీపి నాయకులు పల్లి వాసు



**బిక్కవోలు , నవంబర్ 18 ( ప్రభాతవార్త ) :**

తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు లో అతి ప్రాచీనమైన శ్రీ కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి మహోత్సవముల సందర్భంగా పందిరి రాట ముహూర్తం అంగరంగ వైభవంగా జరిగింది. బిక్కవోలు వచ్చేనెల 6 తారీకు నుండి 7 తారీకు వరకు జరిగే సుబ్రహ్మణ్యం స్వామి షష్ఠి ఉత్సవాలు సందర్భంగా పల్లి వాసు దంపతుల చేతులమీదుగా పందిరి రాట మంచి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం వాసు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ ఉత్సవాలు ఘనంగా జరు గుతాయని అలాగే ఈ సంవత్సరం కూడా స్థానిక శాసనసభ్యులు రామకృష్ణా రెడ్డి ఆదేశాలమేరకు కమిటీ అందరూ ఈ కార్యక్రమాలు ఘనంగా చేయాలని అనుకోవడం జరిగింది అని అలాగే ఈ ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పోలీస్ వారి సహకారం తో తగిన జాగ్రత్తలు తీసుకో వడం జరుగుతుంది అని అలాగే ఎలాంటి అవాంచనియ సంఘటనలు జరగకుండా గుడికి వచ్చే భక్తులు అన్ని విధాలా సహక రించాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో అలయ ఈ.వో భాస్కర్, బిక్కవోలు ఎసై రవిచంద్ర, సాయిబాబు, చిట్టిబాబు చౌదరి, త్రిమూర్తులు, కూటమి నాయకులు కార్యకర్తలు స్వామి వారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్య ద్వారా విద్యార్థుల భవిత బంగారుమయం : కలెక్టర్ షన్మోహన్ షగిలి



**తొండంగి , నవంబర్ 18 ( ప్రభాతవార్త ) :**

విద్యార్థులకు విద్యతో వారి భవిత బంగారుమయం అవుతుందని, , కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి అన్నారు. సోమవారం బెండపూడి జడ్పీహెచ్ఎస్ స్కూల్లో స్టార్ఫెచ్ ఇన్నోవేషన్స్ సంస్థ నిర్వహిస్తున్న "పంచ్ పతాకా ఛాలెంజ్ ఎగ్జామ్"ను విద్యార్థులకు ప్రాక్టికల్ గా చూపించారు. ఈ చారిత్రాత్మక ప్రయోగం ద్వారా విద్యార్థులు రియల్ టైమ్‌లో పరీక్షను పొందడం మొదటిసారిగా సుసాధ్యం అవుతుందని ఆయన అన్నారు . విద్యార్థులకు విద్యతో కలిగే ప్రయోజనాలు మరియు రాబోయే భవిష్యత్‌లో దీని ప్రాముఖ్యతను వివరించారు. రోబోటిక్స్ వంటి సాంకేతిక విభాగాల్లో విద్యార్థులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా, వారు భవిష్యత్ ప్రపంచానికి సన్నద్ధం అవుతారని అన్నారు. విద్యార్థుల జీవితాలలో విద్య ఒక ముఖ్యమైన భాగంగా మారాలనే ఆశయంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిం చడం, వారికి నైపుణ్యాలను ప్రాక్టికల్‌గా అభ్యసించే అవకాశం కల్పించడం వల్ల వారి ప్రతిభ మరింతగా వృద్ధి చెందుతుందని అభిప్రా యపడ్డారు. ఈ ప్రత్యేక వెబ్‌సైట్ ద్వారా విద్యార్థులకు వివిధ శిక్షణా కార్యక్రమాలు, ప్రాక్టీస్ ఎగ్జామ్‌లు, మరియు పరీక్షల విశ్లేషణ లు అందుబాటులో ఉన్నాయి. విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపర్చు కోవడానికి ఇది ఒక ఉత్తమ వనరుగా నిలుస్తుంది. ఈ విధానం ద్వారా విద్యార్థులు తమ విద్యా ప్రయాణంలో ముందడుగులు వేయగలు గుతారన్నారు.. ఇది విద్యార్థులకు సులభ తరంగా అర్థమవుతున్నట్లయితే జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ప్రవేశపెట్టాలని జిల్లా కలెక్టర్ డీఈఓ కు చూసించారు. ఈ కార్యాచరణ అమలులో విద్యాశాఖ అధికారులంతా శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి పిల్లి రమేష్ , జిల్లా సైన్స్ అధికారి మైలపల్లి శ్రీనివాస్ వినీల్, స్టార్ఫెచ్ ఇన్నోవేషన్స్ వ్యవస్థాపకులు అవనిగడ్డ రఘు వంశీ, సహ వ్యవస్థాపకురాలు కాకరపల్లి దివ్య శ్రీ, డిప్యూటీ డీఈవో , పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపా ధ్యాయులు , విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# భక్తులతో కటకటలాడిన శైవక్షేత్రాలు..ఆలయంలో జ్యోతిర్లింగార్చన

**శంకవరం , నవంబర్ 18 ( ప్రభాతవార్త ) :**

పవిత్ర కార్తీక మాసం సోమవారం పురస్కరించుకుని శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి మండల కేంద్రమైన శంకవరంలో గల పార్వతి మల్లేశ్వర స్వామి ఆలయం కత్తిపూడి లో గల కాశీ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది ...కార్తీక మాసం మూడో సోమవారం కావడంతో శివాలయంలో తెల్లవారుజాము నుండి భక్తులు దర్శనాలు ప్రారంభమయ్యాయి... ఆలయ అర్చకులు ర్యాలీ సుబ్రహ్మణ్య కుమార్ శర్మ స్వామివారికి ముందుగా మహన్యాస పూర్వక అభిషేకం నిర్వహించి సర్వదర్శనాలు ప్రారంభిం పజేశారు... అభిషేకాలు చేసుకునే భక్తులు, అయ్య ప్ప స్వాములు భక్తులతో ఆలయం కిటకిటలాడింది. ఆలయ కమిటీ సేవా సమితి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దగ్గరుండి పర్యవేక్షణ చేశారు.... స్వామివారికి అలంకరించిన తీరు విశేషంగా ఆకట్టుకుంది వివిధ రకాల అభిషేకాలు నిర్వహించి పంచ హారతులు, నక్షత్ర హారతులు నీరాజన



మంత్రపుష్పాలు సమర్పించారు. గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాలను భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి నీ దర్శిం చుకున్నారు సాయంత్రం ఆలయ ఆవరణలో నిర్వహించిన జ్యోతిర్లింగార్చన కార్యక్రమంలో మహిళలు విశేషంగా పాల్గొని పూజలు నిర్వహిం చారు. ఆలయ ధర్మకర్త మంచాల సత్యనారాయణ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు విజయచంద్రారెడ్డి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు

# భక్త దేదీప్యమానం..లక్ష దీపోత్సవం



**తూర్పుగోదావరి జిల్లా , నవంబర్ 18 (ప్రభాతవార్త)**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన రాజమహే ంద్రవరం కోటిలింగాలరేవులో లక్ష దీపోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. పవిత్ర కార్తిక మాసంలో మహాశివుడికి ప్రీతికం మైన సోమవారం నాడు సాయంత్రం లక్ష దీపోత్సవం సందర్భంగా దక్షిణకాశీగా పేరొందిన రాజమహేంద్రవరం గోదావరితీరం దీపకాంతుల తో వెలుగులీనింది. శ్రీ ఉమా కోటలింగేశ్వర స్వామి దేవస్థానం, శ్రీసీతారామ దేవస్థానం, పంతం సత్యనారాయణ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో 12వ లక్ష దిపోత్సవం అత్యంత వైభవోపేతంగా జరిగింది. గోదావరి తీరం శివనాస్మరణతో మారుమోగింది. వేలాది మంది భక్తులతో పాటు, ప్రజాప్రతినిధులు, నగర ప్రముఖులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ దంపతులు హాజరయ్యారు. ఆధ్యాత్మిక చింతనతో కార్తిక దీపాలు వెలిగించి, హారతులు ఇచ్చారు. కోటిలింగాలరేవులో మెట్లపై ఏర్పాటు చేసిన మట్టి ప్రమిదలలో దీపాలు వెలిగించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా కోటిలింగాలరేవులో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదిక అశేష అశేష భక్తజనాన్ని విశేషంగా ఆకట్టుకుంది. గోదావరిమాతకు హాజరతులు, కార్తిక దీపోత్సవం వచ్చిన ప్రముఖుల చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ప్రత్యేక వేదిక పై ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహి ంచారు దీపారాధన ఆహుతులను విశేషంగా ఆకట్టు కున్నాయి. వేదికకు ఇరువైపులా పుష్పాలం కరణలు, విద్యుత్ దీపాలతో అలంకరణ, శివలింగాల ఏర్పా టు, వివిధ ఆధ్యాత్మిక రూపాలతో దేవతల అలంకరణ చేసారు .మహాశివుడికి గోదావరి మాతకు కూడా 3 దశలుగా హారతులు ఇచ్చారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులే ప్రమి దలు, ఒత్తులు, నూనె సరఫరా చేశారు. వేలాదిగా భక్తులు తరలివచ్చారు. కోటిలిం గాల ఘటంతా భక్తజన సంద్ర ం గా మారింది... రాత్రి 10 గంటల వరకూ స్వామివారిని భక్తులు దర్శిం చుకున్నారు. ఎమ్మెల్యే బత్తుల రామకృష్ణ మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని పరిరక్షించడంలో పంతం కొండల రావు గత కొంత కాలంగా చేస్తున్న అధ్యాత్మిక కృషిని అభినందించారు. ఎంతో వ్యయ ప్రయాసలకి ఓర్చి కార్తీక మాసంలో శివుడి కి ఇంత ఘనంగా దీపోత్సవం నిర్వహించడం గొప్ప విషయమని చెప్పారు.



# హిందూ శ్మశాన వాటిక ఆక్రమణలు తొలగించండి : జనసేన నేత మేకల కృష్ణ డిమాండ్

**శంఖవరం , నవంబర్ 18 ( ప్రభాతవార్త ) :**

మండల కేంద్రం శంఖవరంలో గల హిందూ శ్మశాన వాటికను కబ్జా కోరల నుండి కాపాడాలని ప్రముఖ సామాజిక కార్యకర్త, జనసేన నేత, జిల్లా టెలికమ్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు మేకల కృష్ణ డిమాండ్ చేసారు. ఈ మేరకు సోమవారం నాడు తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో తహశీల్దార్ ఎన్ పోతురాజుకు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ఎస్ సుబ్రహ్మణ్య శర్మకు శంఖవరం గ్రామానికి చెందిన హిందూ శ్మశాన వాటికను కబ్జా కోరల నుండి సంరక్షించాలని మేకల కృష్ణ పిర్యాదు చేసారు. దీనిపై స్పందించిన తహశీల్దార్ పోతురాజు పంచాయతీ కార్యదర్శి అప్పలరాజుతో చరవాణిలో మాట్లాడుతూ తక్షణమే శ్మశాన వాటిక భూమిని సంరక్షించాలని, ఈ ప్రాంతంలో అక్రమ కట్టడాలను నిర్మించరాదంటూ హెచ్చరించేలా ఫ్లెక్స్ ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో గల అంబేద్కర్, మహాత్మ గాంధీ, జ్యోతిరావ్ పూలే విగ్రహాలకు వినతి పత్రాలను మేకల కృష్ణ



అందించారు. ఈ సంధర్భంగా మేకల కృష్ణ మాట్లాడుతూ శంఖవరం గ్రామం అతి పెద్ద హిందూ స్మశాన వాటికను కలిగి ఉందన్నారు. ఇది సర్వే నెంబర్ 139/1లో య. 2-43ట్లు భూమి ఉందని, దీనిపై అక్రమార్కులు కన్నెసారని, ఇప్పటికే దుకాణాలు కట్టేందుకు అక్రమార్కులు సిద్ధమయ్యారని ఆరోపించారు. శ్మశాన వాటిక ఇది ప్రతీ ఒక్క హిందువు ఉపయోగించుకునే కర్మ భూమి అని, చాలా గ్రామాల్లో ఈ కర్మ భూమిని ఒక సుందర వనంలా తీర్చిదిద్ది అభివృద్ధి చేసుకుంటుంటే, శంఖవరంలో మాత్రం కబ్జాకు దిగడం దారుణమన్నారు. ఇప్పటికైనా హిందువులంతా ఐక్యతతో శ్మశాన వాటికను సంరక్షణకు నడుం బిగించాలని సామాజిక కార్యకర్త, జనసేన నేత మేకల కృష్ణ పిలుపునిచ్చారు.

# భక్తులతో పోటెత్తిన శైవ క్షేత్రాలు

**- ఏకాదశ రుద్రుల దర్శనార్థం ఆర్టీసీ ప్రత్యేక సర్వీస్**

**- భక్తుల సౌకర్యార్థం అల్పాహారం అందించిన ఆలయ కమిటీలు**



**అంబాజీపేట , నవంబర్ 18 ( ప్రభాతవార్త ) :**

శివునికి ప్రీతిపాత్రమైన కార్తీక మాసంలో శివుని దర్శనార్థం భక్తులతో శైవక్షేత్రాలు సోమవారం పోటెత్తాయి. అంబాజీపేట, అయిన విల్లి మండలాలలో కొలువై ఉన్న ఏకాదశ రుద్రుల దర్శనార్థం ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలతో పాటు పలు జిల్లా నుండి భక్తులను తరలించేందుకు ఏపీఎస్ఆర్టీసీ ప్రత్యేక సర్వీస్ నిర్వహించారు. ఏకాదశరుద్రుల ఆలయాల వద్ద భక్తుల సౌకర్యార్థం ఆయా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో త్రాగునీరు,ప్రసాదం, అల్పాహారములను భక్తులకు పంపిణీ చేశారు. పుల్లేటికుర్రు గ్రామంలో వేంచేసియున్న శ్రీ వ్యాఘేశ్వర స్వామి, మదన గోపాల స్వామి వార్లకు లక్షపత్రిపూజ అత్యంత వైభవంగా నిర్వహించారు. అలాగే శ్రీశ్రీశ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ వ్యాఘేశ్వర స్వామి, శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణే శ్వర స్వామికి, వక్కలంకలో అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలు జరిపారు. స్వామివారికి రుద్రహోమము, సూర్యనమస్కారములు, సుందరకాండ పారాయణం తదితర పూజా కార్యక్రమాలను వేదపండితుల నడుమ నిర్వహించారు. వ్యాఘేశ్వరంలో వ్యాఘేశ్వరునికి, మాచవరం కందుల మల్లేశ్వరస్వామి, శ్రీ రాజరాజేశ్వరి స్వామి వారి ఆలయం, కె.పెదపూడి, గంగల కుర్రు ,గంగలకుర్రు అగ్రహారం, నందంపూడి, తొండవరం, వాకల గరువు, మొసలపల్లి, ముక్కామల, వక్కలంక, కముజు వారిలంక, చిరతపూడి,ఇసుకపూడి, ఇరుసుమండ, పసుపల్లి గ్రామాల్లో ఉన్న శివాలయాల్లోను భక్తులు పోటెత్తారు.



# సీజనల్ వ్యాధులపై శిక్షకులను సిద్ధం చేస్తూ...!

**- నేటి నుంచి రాజమహేంద్రవరంలో రెండ్రోజులు శిక్షణ**




**రాజమహేంద్రవరం , నవంబర్ 18 ( ప్రభాతవార్త ) :**

సీజనల్ వ్యాధులను సంపూర్ణ స్థాయిలో ఎదుర్కొనేందుకు వైద్య ఆరోగ్య శాఖ సన్నద్ధమవుతోంది. ఇందుకోసం మంగళవారం నుంచి రెండ్రోజుల పాటు రాజమహేంద్రవరంలో ప్రత్యేక శిక్షణా కార్యక్రమానికి రంగం సిద్ధం చేసింది. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్టమైన నియంత్రణ చర్యలు తీసుకునే విధంగా క్షేత్రస్థాయిలో పనిచేసే ఆరోగ్య సహాయకుల పనితీరుకు మరింత పదును పెట్టే విధంగా ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందని జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు సోమ వారం పత్రికల వారికి వెల్లడించారు. జిల్లా మలేరియా ఇంచార్జి అధి కారి డాక్టర్ జె.సంధ్య సారథ్యంలో జిల్లా మలేరియా సహాయ అధికారి నక్కా వెంకటేశ్వరరావు ఈ రెండ్రోజుల శిక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి ఎంపిక చేసిన ఆరోగ్య సహాయకులు రెండ్రోజుల శిక్షణకు రాజమహేంద్రవరంలోని ఆనం కళాకేంద్రంకు వస్తున్నారన్నారు. జాతీయ కీటక జనిత వ్యాధుల నివారణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయండం గురించి ఈ శిక్షణా కార్యక్రమంలో వివరిస్తూ ఉద్యోగులకు నిష్టాతులైన శిక్షకులతో తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందన్నారు. వాతావరణ మార్పులతో సంభవించే వ్యాధులు, అవి ప్రబలకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలను వివరించడం జరుగుతుం దన్నారు. దోమలు, లార్వా నియంత్రణ కార్యక్రమం, ఫాగింగ్ నిర్వహణ, తదితర అంశాలపై దిశా నిర్దేశం చేస్తారని వివరించారు.

# ఏసిబి ట్రాప్‌లో రంగంపేట మండల సర్వేయర్ చిక్కాల ధర్మా రావు

**- ఎసిబి డిఎస్పీ ఎమ్..కిషోర్ కుమార్ ఆద్వర్యంలో దాడి చేసిన బృందం**



**రాజమహేంద్రవరం , నవంబర్ 18 ( ప్రభాతవార్త ) :**

ఈలకొలను గ్రామానికి చెందిన బత్తిన సత్యవతి పేరున ఉన్న పొలం తప్పుగా ఉన్నందున దానిని సరిచేయుటకు తన కుమారుడు బత్తిన రాముడు నుంచి రంగంపేట మండల సర్వేయర్ చిక్కాల ధర్మారావు 75 వేలు లంచం డిమాండ్ చేయగా, ఇచ్చుటకు ఒప్పందం కుదురుకున్న రాముడు ఏసిబి అధికారులను ఆశ్రయించగా సోమవారం సాయంత్రం తహసీల్దార్ కార్యాలయం లో రూ.75 వేలు లంచం తీసుకుంటూ ఉండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఎసిబి అధికారులు. బృందం లో ఇనస్పెక్టర్ ఎన్వి భాస్కర్ రావు, డి.వాసు కృష్ణ, వై సతీష్, ఇతర సిబ్బంది

# పెద్దలసభను రాజకీయ పునరావస కేంద్రాలు కానివ్వవద్దు

**- బండారును విద్యార్థుల పక్షాన అభ్యర్థిగా నిర్ణయం**



**అమలాపురం , నవంబర్ 18 ( ప్రభాతవార్త ) :**

ఆంధ్రానివర్సిటీ పూర్వవిద్యార్థుల సంఘం(కోనసీమ శాఖ),వివిధ ప్రజాసంఘాల నేతల సమావేశం స్థానిక కోకాస్ వేదిక మందిరం లో జరిగింది. రాబోయే గ్రాడ్యుయేట్ ఎంఎల్సీ ఎన్నికల అంశం పై సుదీర్ఘంగా చర్చించింది. ఇంత వరకు శాసనమండలి సభ్యులుగా పనిచేసినవారెవ్వరి వలన విద్యార్థులు కు జరిగిన మేలు శూన్యం అని సమావేశం అభిప్రాయపడింది. ఈ ఎన్నికలకు సంబంధించి రాజకీయపార్టీ లు అత్యుత్సాహంతో అభ్యర్థిని ప్రకటించడం పట్ల కూడా సమావేశం ఆక్షేపణ వ్యక్తం చేసింది. విద్యారంగానికి చెందని వ్యాపారస్తు లకు, రాజకీయ నిరుద్యోగులు కు విద్యార్థుల సమస్యలు గురుంచి ఏమి తెలుసనీ వక్తలు మాట్లాడారు. విద్యార్థుల సమస్యలు పరిష్కారానికి రెండు దశాబ్దాలుగా కృషి చేసిన చరిత్ర ఏయూ పూర్వ విద్యార్థుల సంఘం కు వుందని వక్తలు పేర్కొన్నారు. ఈ అంశం పై బహిరంగ చర్చకు తాము సిద్ధమని సవాలు విసిరారు. ఉభయ గోదావరి జిల్లాల్లో గల ప్రతీ అసెంబ్లీ నియోజక వర్గంలో ఆయా ఏయూ పూర్వ విద్యార్థులు సంఘం శాఖల ప్రతినిధులు తో ఇదే తరహా సమావేశాలు నిర్వహిస్తమని నిర్వాహకులు స్పష్టం చేసారు. విద్యార్థుల సమస్యలుపై పోరాడివాటి పరిష్కరానికి కృషి చేయ డంలో సుదీర్ఘ అనుభవం కల్గిన తమ శాఖ అధ్యక్షులు సీనియర్ అధ్యాపకు లు బండారు రామమోహన్ రావు ను రాబోయే ఎంఎల్సీ ఎన్నికల్లో తమందరి దరుపున అభ్యర్థిగా సమావేశం ప్రకటించింది. ఈ సమావేశం లో ప్రైవేటు కళా శాలల యాజమాన్యం,అధ్యాపకుల సంఘం నేతలు,ప్రైవేటు స్కూల్స్ యాజ మాన్యం,ఉపాధ్యాయ సంఘం నేతలు,కార్మిక సంఘం నేతలు,ప్రభుత్వ ఉద్యోగులు, మాలమహానాడు సంఘం ప్రతినిధులు,బీసీ సంక్షేమ సంఘం ప్రతి నిధులు, కళాకారులు, గ్రాడ్యుయేట్ ఓటర్లు తదితర సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

